ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet
Edition
శుక్రవారం 21 నవంబరు 2025 www.prajaswaramdaily.com 1 pm

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్నరాష్ట్రపతి

తిరుమల, ప్రజాస్వరం : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరుమల శ్రీవారిని శుక్రవారం దర్శించు కున్నారు. అంతకు ముందు ఆలయ మహాద్వారం వద్ద ఆమెకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ , అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు ఆమెకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్రపతికి స్వామివారి చిత్రపటాన్ని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అందించారు.





# కనకమామిడిలో
# రెండు కార్లు ఢీ.. ఇద్దరి మృతి

**నలుగురి పరిస్థితి విషమం**

రంగారెడ్డి జిల్లా, ప్రజాస్వరం : రంగారెడ్డి జిల్లా బీజాపూర్ హైవేపై మొయినాబాద్ మండలం కనకమామిడి పరిధిలోని తాజ్ డ్రైవ్ ఇన్ సమీపంలో రెండు కార్లు ఢీకొన్నాయి. దీంతో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. ఈ ఘటనలో కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాద తీవ్రతకు కార్లు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఘటనాసలికి చేరుకున్నారు. ఆ మేరకు సహాయక చర్యలు చేపట్టారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పంత్‌కు కెప్టెన్సీ బాధ్యతలు



స్పోర్ట్స్ , ప్రజాస్వరం : గువాహటి వేదికగా శనివారం నుంచి టీమ్ఇండియా, దక్షిణాఫ్రికా మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ మొదలు కానుంది. గిల్ గైర్హాజరీలో రిషభ్ పంత్ టీమ్ఇండియాకు సారథ్యం వహించనున్నాడు. మొదటి టెస్ట్ మ్యాచ్ లో గిల్ మెడనొప్పితో మైదానాన్ని వీడటం విదితమే. ప్రస్తుతం అతన్ని జట్టు నుంచి రిలీజ్ చేశారు. శుక్రవారమే ముంబయికి వెళ్లాడు. అతడు మొదట జట్టుతోపాటు గువాహటికి చేరుకున్నప్పటికీ ప్రాక్టీస్ లో పాల్గొనలేదు. ముంబయిలో కొన్ని రోజులు విశ్రాంతి తీసుకున్న తర్వాత మరోసారి వైద్యులను సంప్రదించనున్నాడు. గిల్ ను సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్ కు పంపే విషయమై మరికొన్ని రోజుల్లో దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది.

# మిస్ యూనివర్స్-2025గా
# ఫాతిమా బాష్

అందాల బొమ్మ

**భారత్ నుంచి మణికా విశ్వశర్మ ప్రాతినిధ్యం..**

**టాప్ 12లో నిలవలేకపోయారు**

థాయ్ లాండ్, ప్రజాస్వరం : థాయ్ లాండ్ వేదికగా నిర్వహించిన మిస్ యూనివర్స్ -2025 పోటీల్లో మిస్ మెక్సికో ఫాతిమా బాష్ విజేతగా నిలిచింది. దీంతో ఈ ఏడాది విశ్వ సుందరి కిరీటం ఈ భామను వరించింది. గతేడాది మిస్ యూనివర్స్ గా నిలిచిన డెన్మార్క్ భామ విక్టోరియా కెజార్ హెల్విగ్.. ఫాతిమాకు అందాల కిరీటాన్ని అందజేశారు. ఇక తొలి రన్నరప్ గా థాయ్ లాండ్ కు చెందిన ప్రవీనర్ సింగ్ , రెండో రన్నరప్ గా వెనెజువెలాకు చెందిన స్టిఫానీ అబాసలీ నిలిచారు. ఈ పోటీల్లో భారత్ నుంచి మణికా విశ్వకర్మ ప్రాతినిధ్యం వహించినప్పటికీ.. ఆమె కిరీటం దక్కించుకోలేకపోయారు. రాజస్థాన్ కు చెందిన మణిక.. స్విమ్ సూట్ రౌండ్ తో టాప్ 30 వరకు చేరుకుంది. టాప్ 12లో నిలవలేకపోయారు.







# అన్నపూర్ణ, రామానాయుడు
# స్టూడియోలకు జీహెచ్ఎంసీ నోటీసులు

హైదరాబాద్ , ప్రజాస్వరం : అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు జీహెచ్ఎంసీ నోటీసులు జారీ చేసింది. ట్రేడ్ లైసెన్స్ ఫీజు తక్కువ చెల్లిస్తున్నట్లు గుర్తించి శుక్రవారం రెండింటికీ నోటీసులు జారీ చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్ లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తూ కేవలం 8,100 చదరపు అడుగులు చూపిస్తున్నారు. దీనికి 11,52,000 చెల్లించాల్సి ఉండగా, రూ.49వేలు మాత్రమే ట్యాక్స్ పే చేస్తున్నట్లు తెలిపారు. రామానాయుడు స్టూడియోస్ నిర్వాహకులు కూడా 68,000 చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ కేవలం 1900 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ పే చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. రూ.2,73,000 చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.7,600 మాత్రమే చెల్లిస్తున్నారని చెప్పారు. దీంతో పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలి అని హెచ్చరికలు జారీ చేస్తూ జూబ్లీహిల్స్ సర్కిల్ అధికారుల ఈ రెండు సంస్థలకు నోటీసులు ఇచ్చారు.

# పెరట్లోనే గంజాయి పెంపకం

**పోలీసుల అదుపులో నిందితుడు**

**మొక్కలు పరిశీలిస్తున్న ఎస్సై సుధీర్ కుమార్** →



నాగార్ కర్నూల్, ప్రజాస్వరం: మత్తుకు బానిసైన వ్యక్తి గంజాయి కొనలేక పెరట్లోనే సుమారు 20 గంజాయి మొక్కలు గుర్తించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం పల్కపల్లిలో గురువారం వెలుగుచూసింది. గ్రామానికి చెందిన నాగనూలు మధు అచ్చంపేట పట్టణంలో ఎలక్ట్రీషియన్ పనులు చేస్తుంటాడు. మూడేళ్ల కిందట గంజాయికి బానిసయ్యాడు. అధిక ధరలకు మార్కెట్ లో కొనుగోలు చేయలేక అమ్రాబాద్ మండలం మన్ననూర్, హైదరాబాద్ లో గంజాయితో పాటు విత్తనాలు సేకరించాడు. రెండేళ్ల నుంచి ఇంటి వద్దే మొక్కలు పెంచుతూ గంజాయి తాగుతున్నాడు. తెలిసిన వ్యక్తులకు విక్రయించడం, వారితో కలిసి తాగేవాడు. అందిన సమాచారం మేరకు అచ్చంపేట రెండో ఎస్సై సుధీర్ కుమార్ తనిఖీలు వచ్చి తనిఖీ చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఎస్సై సద్దాం పేర్కొన్నారు. అనంతరం సీఐ నాగరాజు, ఎస్సై సద్దాంలకు సమాచారం అందించి దర్యాప్తు ప్రారంభించారు.

## బంగ్లాలో భూకంపం

ఢాకా: బంగ్లాదేశ్ రాజధాని ఢాకా సమీపంలో భూమి కంపించింది. రిక్టర్ స్కేల్ పై 5.5గా తీవ్రత నమోదైంది. ఈ భూకంపం నేప థ్యంలో పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా లోనూ భూకంపం సంభవించింది. ప్రజలు ఇళ్లలో నుంచి రోడ్డు మీదకు చేరారు.

# జూనియర్ ట్రంప్ దంపతులదాండియా


**భారత పర్యటనలో వీరు**

**అనంత్అంబానీ నిర్వహిస్తున్న అతిపెద్ద వన్యప్రాణుల పునరావాస కేంద్రం వంతారా సందర్శన**

**అమెరికన్ వ్యాపారవేత్త కుమారుడి వివాహం ఉదయ్‌పుర్లో.. హాజరయ్యేందుకు రాక**



ముంబయి, ప్రజాస్వరం : అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ కుమారుడు జూనియర్ ట్రంప్ దంపతులు ఇండియాలో పర్యటిస్తున్నారు. దానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంత్ అంబానీ నిర్వహిస్తున్న అతిపెద్ద వన్యప్రాణుల పునరావాస కేంద్రం వంతారా ను జూనియర్ ట్రంప్ , ఆయన భార్య వెన్సెన్ లు సందర్శించారు. అక్కడి సిబ్బందిని కలిసి మాట్లాడటంతో పాటు.. వంతారాకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా ఉన్న గణపతి ఆలయాన్ని సందర్శించారు. జూనియర్ ట్రంప్ దంపతులు అక్కడ ప్రార్థనలు చేశారు. ఈ క్రమంలో అక్కడ అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ లతో కలిసి దాండియా ఆడారు. దీనికి ముందు ఆయన ఆగ్రాలోని ప్రేమకు చిహ్నామైన తాజ్ మహల్ ను సందర్శించారు. కట్టడం వివరాలు తెలుసుకోవడంతో పాటు పలుచోట్ల ఫొటోలు కూడా తీసుకున్నారు. ఓ అమెరికన్ వ్యాపారవేత్త కుమారుడి వివాహం ఉదయ్ పుర్ లో జరగనుంది. దీనిలో పాలొనేందుకు ట్రంప్ జూనియర్ తొలిసారి భారత్ కు వచ్చారు.



# ఎగిరిపడిన విమాన ఇంజిన్

వాషింగ్టన్ : అమెరికాలోని కెంటకీలో ఇటీవల ఘోర విమాన ప్రమాదం జరుగగా 14 మంది దుర్మరణం పాలయ్యారు. ఇందుకు సంబంధించి కీలక విషయాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. విమానం నుంచి ఇంజిన్ విడిపోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు దర్యాప్తు బృందం నిరారించింది. మంటల్లో నుంచి విమానం ఇంజీన్ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. వీడియోను చూసిన జనం అయ్యో ఇలా ప్రమాదం జరిగి పలువురు ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.